# దివాకర్ రెడ్డి ని కలిసిన

## జైన్ అసోసియేషన్ సభ్యులు...

ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :తుడా చైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతి జైన్ అసోసియేషన్ సభ్యులు దినేష్ జైన్, సురేష్ జైన్, గ్యాంన్ చంద్ర జైన్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. సేవభావం కలిగిన దివాకర్ రెడ్డి తుడా ఛైర్మెన్ గా రావడం సంతోషంగా ఉందన్నారు. ఆయన హయాంలో తిరుపతి నగరం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. చతుర్మాసంలో తుడా ఛైర్మెన్ పవిత్ర జైన్ మందిరాన్ని సందర్శించాలని కోరారు.



# మృతదేహానికి నివాళులర్పించిన చంద్రగిరి ఎమ్మెల్యే

ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :పాకాల మండలం పెద్ద రామాపురం పంచాయతీ పరిధిలోని వెంకట్రామపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలాజీ చౌదరి అన్న ఎ.జీవానంద చౌదరి మృతి బాధాకరం : ఎమ్మెల్యే పులివర్తి నాని.స్తానిక నాయకులతో కలిసి వారి స్వగ్రామానికి వెళ్లి ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి... కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే పాకాల మండలం పెద్ద రామాపురం పంచాయతీ పరిధిలోని వెంకట్రామపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలాజీ చౌదరి ఎ.జీవానంద చౌదరి అనారోగ్య కారణాలతో మృతి చెందాడన్న విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని గ్రామానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల కోసం పోరాటం...

ప్రజాప్రతినిధి//ర్యాల జనగామ:చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ ఆఫీస్ లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేర్యాల ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న లబ్ధిదారులు.తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఆయాయ్యని ఉదయాన్నే మంజూరు పత్రాలు తీసుకోవాలని గ్రామాల్లో గ్రామ కార్యదర్శి చెప్పారని ఇప్పుడు మాత్రం ఇవ్వడం లేదని ఆందోళన చేస్తున్న లబ్ధిదారులుప్రభుత్వ నిర్లక్ష్యంతో లబ్ధిదారులకు పట్టాల పంపిణీ ఆలస్యం అవుతోంది అని ప్రభుత్వం పై మండిపడుతున్న లబ్ధిదారులు



# ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో గరిడేపల్లి ఎస్ఐ కి ఘనంగా సన్మానం

(గరిడేపల్లి జూలై 14 ప్రజా ప్రతినిధి న్యూస్) :సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల ఎస్సై చలికంటి నరేష్ ని కలిసి సన్మానించి పరిచయ కార్యక్రమం చేసుకోవడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంఆర్పిఎస్, ఎంఎస్పి మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగ మాట్లాడుతూ ఎస్సై గారికి ధన్యవాదాలు తెలుపుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాది గారి సుదీర్ఘ పోరాటం తర్వాత, ఎందరో మాదిగ అమరవీరులు ప్రాణ త్యాగం ఫలితంగా ఎస్సీ వర్గీకరణ జరిగిందని, సాధించిన వర్గీకరణ ఫలాలను పొందాలి అంటే చదువులలో, ఉద్యోగాలలో,రాజకీయాలలో, ఆర్థిక విషయాలలో పురోగతి సాధించాలని, మార్గద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఇట్టి విషయంలో ఎస్ ఐ గారి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది. వారికి కూడా మా వంతు ఎమ్మార్పీఎస్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని, లా అండర్ ఆర్డర్ విషయంలో ఎస్సై గారికి సహకరిస్తామని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా గరిడేపల్లి ఎస్ఐ చలిగంటి నరేష్ గారు నూతన కమిటీని సన్మానించి, అభినందనలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎం జె ఎఫ్ గరిడేపల్లి మండల అధ్యక్షులు బరిగెల విజయ్ కుమార్, ఎంఎస్పి మండల అధ్యక్షులు పోలేపల్లి రాంబాబు, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి గుండెపంగు అభిషేక్, ఉపాధ్యక్షులు చిలక సైదా బాబు, దూరే వినోద్, ప్రధాన కార్యదర్శి బరిగెల సతీష్, ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, సహాయ కార్యదర్శి అలంపల్లి శేఖర్, ఎమ్ఎస్ఎఫ్ కన్వీనర్ కొత్తపల్లి పవన్, అబ్బిరెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులు రేవూరి సాయికిరణ్, ఉద్యమకారుల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి, విజయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పేద ప్రజల సొంతిటికలను నెరవేరుస్తున్న కాంగ్రెస్

మనప్రజాప్రతినిధి//చేర్యాలజనగామ: జనగామ నియోజకవర్గం మద్దూరు మండలంలోని మర్మాముల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో విష్ణు మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలని నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగాం జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి,కి అభినందనలు తెలిపారు. నిరుపేద ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఈరోజు ముగ్గు పోయడం జరిగిందని,పేద ప్రజల సొంతింటి కలని సాకారం చేస్తున్నామని మర్మాముల గ్రామ అధ్యక్షుడు అరటి విష్ణు అన్నారు.ఇల్లు రానివారు ఆందోళన చెందవద్దని ఇల్లు రానివారికి రెండో విడతలో తప్పకుండా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నెరవేస్తున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పెద్దఊట్ల భూపతిరెడ్డి,మాజీ సర్పంచ్ వెల్లి గోపాల్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తుల భూపాల్ రెడ్డి, మరియు సుధాకర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బత్తిని సిద్ధులు గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందరాజమల్లయ్య, గ్రామపంచాయతీ సెక్రటరీ కానుకుంట్ల రేణుక, మద్దూరు మండలం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సుందరి సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.



# చలో సూర్యాపేట

మనప్రజాప్రతినిధి(హుజూర్ నగర్) :సోమవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామచందర్ రావు అధ్యక్షులుగా ఎన్నికైన తర్వాత జిల్లాల పర్యటనలో భాగంగా మొట్టమొదటగా తన స్వంత జిల్లా అయిన సూర్యాపేట కు విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి కార్యకర్తల సమావేశంలో పాల్గొనడానికి భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో తరలివెళ్లిన కార్యకర్తలు, నాయకులు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ మన ప్రియతమ నేత రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నారపురాజు రామచందర్ రావు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న ప్రజా సమస్యలపై పోరాటానికి నడుం కట్టి మొదటగా తన స్వంత జిల్లా మరియు తన స్వంత గ్రామం నుంచే శ్రీకారం చుడతా ఆ అని ప్రకటించి నేడు సూర్యాపేట జిల్లా కేంద్రానికి మరియు కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామానికి విచ్చేస్తున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఇదే భారతీయ జనతా పార్టీ స్వభావం అని, పార్టీ లో నాయకులు ఏ స్థాయికి ఎదిగిన తన మూలాలను మరవరు అని ప్రకటించారు. ఈ సమావేశానికి పట్టణం నుంచి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తో పాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి.ఉమామహేశ్వర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కుందూరు కోటిరెడ్డి, ఇంటి రవి, పట్టణ ఉపాధ్యక్షుడు కొల్లోజు నాగేంద్ర చారి, మేళ్ళచెరువు లక్ష్మణ్, కంటు నాగరాజు, జనార్ధన్ రెడ్డి, మురళి, అరవింద్ సింగ్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆగని బస్సులు అవస్థలు పడుతున్న విద్యార్థులు

ప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి నియోజకవర్గం :శ్రీకాళహస్తిలో ఎన్టీఆర్ పార్కు పక్కన బస్ స్టాప్ నందు ప్రతిరోజు విద్యార్థినీ విద్యార్థులు సాయంత్రం 5 నుంచి బస్సుల కోసం నిరీక్షణ వచ్చిన పల్లెలకు బస్సులు ఆపడం లేదు. చాలా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు దీనిపై సంబంధిత అధికారులు చొరవ తీసుకొని విద్యార్థిని విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు ఆపవలసిందిగా విద్యార్థులు మరియు విద్యార్థిని తల్లిదండ్రులు కోరుతున్నారు.



# విశేష అలంకారంలో విఘ్నేశ్వరుడు

గుంటూరు, చేబ్రోలు జూలై 14 (మన ప్రజాప్రతినిధి) : గుంటూరు జిల్లా చేబ్రోలు గ్రామం నాగేశ్వర స్వామి ఆలయంలో ఆషాడ మాస సంకటహార చతుర్థి అభిషేక అనంతరం విఘ్నేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

